వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 218
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
మే 29, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



# ‘కడాయి’ లో కందిరీగలు

- ఆందోళనలో కస్టమర్లు
- ఏంటని ప్రశ్నిస్తే, నిర్లక్ష్యంగా సమాధానం
- బిల్లు ఇవ్వడానికి నిరాకరణ
- కడాయి రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్



8లో..

## అభివృద్ధి పనులపై సమీక్ష

- పాల్గొన్న ఇంచార్జి మంత్రి పొంగులేటి, సురేఖ



8లో..

## రూ.35 కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం

- నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ఉండకుండా చర్యలు
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8లో..

## మహిళల ఆర్థికాభివృద్ధికి డెయిరీ ఏర్పాటు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో పాల ఉత్పత్తిదారులతో సమావేశం



3లో..

## చిరువ్యాపారుల జోలికి రావొద్దు

- కార్మికుల పొట్టకొడితే ఉద్యమిస్తాం
- కార్మిక భవనం కట్టితీరాల్సిందే
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ కుంపటి
- రాష్ట్ర రాజకీయాల్లో కాకరేపుతున్న కవిత ఎపిసోడ్
- బీఆర్ఎస్ కోవర్టు కవితనా..? లీకు వీరుడు కేటీఆరేనా..?
- కాంగ్రెస్ తో కవిత రాయభారంలో నిజమెంత..?
- లేఖ లీక్ చేసింది ఎవరంటే పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం
- కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు..?
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేసేందుకు కుట్రలు
- కవిత సంచలన వ్యాఖ్యలు

# అన్నాచెల్లెళ్ల సవాల్



వివరాలు 2లో..

తెలంగాణ రాజకీయాల్లో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఎపిసోడ్ కాక రేపుతున్నది. గత వారం రోజులుగా రాష్ట్ర రాజకీయాల్లో కల్వకుంట్ల కుటుంబ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. కేసీఆర్ పిల్లలు ఇద్దరు ఉద్దండులు.. మంచి వాక్చాతుర్యం ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో ఉండాల్సిన వారు అని అందరూ అనుకున్నారు. కానీ, అధికారం దాహంతో అన్నాచెల్లెల్లు సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకునేస్థాయికి చేరుకుంటారని అనుకోలేదు. హన్మకొండ జిల్లాలో ఇటీవల బీఆర్ఎస్ రజితోత్సవ సభ నిర్వహించింది. సభ విజయవంతమైనా.. కవిత తన మనసులో మాట బయటపెట్టింది. నేరుగా తన తండ్రికి చెప్పలేక లేఖ రూపంలో పంపించింది. సభ బాగా జరిగిందనే చెబుతూనే బీఆర్ఎస్ పై సున్నితంగా విమర్శలు చేసిన విషయం తెలిసిందే.. ఈ లేఖ ఎలా బయటకు వచ్చిందనేది ప్రస్తుతం హాట్ టాఫిక్ గా మారింది. లేఖ బయకు వచ్చినప్పుడు కవిత అమెరికాలో ఉన్నారు. ఆమె తిరిగి వచ్చిన తర్వాత లేఖ తానే రాశానని, దీని లీక్ వీరులెవరో బయటకు రావాలని పేర్కొన్నారు. మరుసటి రోజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీలో కోవర్టులు ఉన్నారని మాట్లాడారు. తాజాగా గురువారం కవిత చిట్ చాట్ లో లీక్ వీరులెవరో.. గ్రీకు వీరులెవరో తనకు తెలుసనని వ్యాఖ్యనించారు. ఇది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది.

- వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి

# అన్నాచెల్లెళ్ల సవాల్







- కల్వకుంట్ల కుటుంబంలో రాజకీయ కుంపటి
- రాష్ట్ర రాజకీయాల్లో కాకరేపుతున్న కవిత ఎపిసోడ్
- బీఆర్ఎస్ కోవర్టు కవితనా..?
- లీకు వీరుడు కేటీఆరేనా..?
- కాంగ్రెస్ తో కవిత రాయభారంలో నిజమెంత..?
- లేఖ లీక్ చేసింది ఎవరంటే పెయిడ్ ఆర్టిస్టులతో దుష్ప్రచారం
- కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదు..?
- బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేసేందుకు కుట్రలు

కవిత సంచలన వ్యాఖ్యలు

**వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి :** కేసీఆర్ కుటుంబంలో విభేదాలు పొడుచూపాయి అనేదానికి ఇటు కవిత, అటు కేటీఆర్ వ్యవహార శైలీ, వారి మాటలను బట్టి అర్థమవుతోంది. లేఖ లీక్ చేసింది కేటీఆరా..? లేక సంతోష్ రావా..? కోవర్డు కవితనా..? లేక మరేవారెవరైనా ఉన్నారా..? అనేది అంతుచిక్కని అంశం. కవిత లేఖ కలకలం సంచలం సృష్టిస్తున్నా.. ఈ విషయంలో కేసీఆర్ నోరు మెదపకపోవడం వెనుక ఆంతర్యమేమిటనేది రాజకీయ విశ్లేషకులకు అంతుచిక్కడం లేదు. అయితే, కవిత కొత్త పార్టీ పెడుతుందన్న ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సాధ్యాసాధ్యాలపై చర్చ జరుగుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు అయ్యిందని కొందరు..? లేదు కాంగ్రెస్ తో రాయభారం నెరుపుతుందని మరికొందరు ఇలా రకరకాల ఊహాగానాలు రేకెత్తున్నాయి. ఈ నేపథ్యంలో కవిత చిట్ చాట్ లో మాట్లాడిన తీరు చూస్తే ఇక బీఆర్ఎస్ తో తెగతెంపులు చేసుకోవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఒకవేళ కేసీఆర్ చొరవ తీసుకొని కేటీఆర్, కవిత మధ్య ఏమైనా సయోధ్య కుదర్చుతారా..? లేకపోతే కవితను పొగబెట్టి పంపిస్తారా అనేది వేచిచూడాల్సిందే..

## నా జోలికొస్తే బాగుండదు..

కవిత తన మాటల్లో పదును పెంచారు. లీకు వీరులను పట్టుకోమంటే, గ్రీకువీరులు దండెత్తారని తనదైన శైలిలో ఖండించారు. నాజోలికి వస్తే బాగుండదని సున్నితంగా హెచ్చరించారు. కేసీఆర్‌ను మేమే నడిపిస్తున్నామని చెప్పుకుంటున్నారు. కేసీఆర్‌ను నడిపించేంత పెద్దవాళ్లా మీరు.. నాపై తప్పుడు వార్తలను పార్టీ ఎందుకు ఖండించలేదని సొంత పార్టీ నేతలపై ఫైర్ అయ్యారు. పార్టీ సోషల్ మీడియాలో తనను టార్గెట్ చేశారని ఆవేదన చెందారు. తన లేఖ లీక్ చేసిందెవరో చెప్పాల్సిందేనని పట్టుబట్టారు. కేసీఆర్‌కు నోటీసులు వస్తే ఎందుకు నిరసనలు తెలపలేదు..? ఇంకో నేతకు నోటీసులు వస్తే ఎందుకు హంగామా చేస్తున్నారని కేటీఆర్ ను ఉద్దేశించి మాట్లాడారు. నేను వాళ్లలా చిచోరా రాజకీయాలు చేయను. హుందాగా ఉంటా. పార్టీ చేయాల్సిన పనులు జాగృతి తరపున చేస్తున్నానని చెప్పుకొచ్చారు.

## దూరం పెంచే కుట్ర..

'లేఖ లీక్ చేసింది ఎవరు అని అడిగితే నాపై పెయిడ్ ఆర్టిస్టులు దుష్ప్రచారం చేస్తున్నారు. డబ్బులు ఇచ్చి నన్ను తిట్టిస్తున్నవారికి పార్టీని నడిపించే సత్తా లేదు. కడుపులో బిడ్డను పెట్టుకుని తెలంగాణ కోసం కొట్లాడా. నాకు వెన్నుపోటు రాజకీయాలు తెలియవు. లేఖ ఎందుకు రాశానని అడుగుతున్నారు. ఒకటి కాదు వంద లేఖలు రాశా. లేఖ చదివి కేసీఆర్ చించేస్తారు. ఈ సారి లేఖ ఎలా బయటికి వచ్చింది. జైలుకు వెళ్లేటప్పుడే పార్టీకి రాజీనామా చేస్తానన్నా' అని కవిత పేర్కొన్నారు. కోవర్టులు ఉన్నప్పుడు ఎందుకు పక్కనపెట్టడం లేదన్నారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ ఒక్కరే నాయకుడు. పార్టీలో ఇంకెవరి నాయకత్వాన్ని అంగీకరించనంటూ గట్టిగానే చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఓ మునిగిపోయే నావ. కాంగ్రెస్‌తో రాయబారాలు జరిపే అవసరం నాకు లేదు. నాకు.. కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందన్నారు. నన్ను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసు. కావాలనే నన్ను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కవిత కుండబద్ధలు కొట్టారు.

## వెన్నుపోటు రాజకీయాలు తెల్వదు..

'నాకు ఈడీ నోటీసులు ఇచ్చినప్పుడు.. నన్ను ఏం పీకలేక నీ మీద పడ్డారని కేసీఆర్ అన్నారు. నేను జైల్ లో ఉన్నప్పుడు.. బీజేపీలో చేరుతామంటూ అన్నారు. అది పార్టీ కార్యకర్తలను మోసం చేసునట్టు అవుతుందని చెప్పా.. జైల్ లో ఉంటాననే కేసీఆర్ కు చెప్పాను.. నాకు కేసీఆర్ లెక్కనే కొంచెం తిక్క ఎక్కువ.. నేను సూటిగా మాట్లాడతా.. వెన్నుపోటు రాజకీయాలు తెల్వదు' అని కవిత వ్యాఖ్యలు చేయడం సంచలం సృష్టించింది. నా దగ్గరకు వచ్చిన దూతలు ఇష్టమొచ్చినట్టు రాయిస్తున్నారు. నా మీద ఒక పత్రిక అసత్య కథనాలు రాస్తున్నా.. పార్టీ తరపున ఎవరూ స్పందించలేదు. పార్టీలోని కొందరు నేతలు నాకు వ్యతిరేకంగా డ్రైవ్ చేస్తున్నారు. ఇది నా పార్టీ కూడా.. నాకు హక్కుంది.. మీ సొంత నేతకు నోటీసులు వస్తే స్పందించరా.. నేను మా నాన్నకు రాసిన లేఖ.. ఇంటర్నల్.. ఎలా లీక్ అయింది.. ? అని కవిత ప్రశ్నించారు.

## బీజేపీలో విలీనం చేసేందుకు కుట్రలు..

నేను చిచోర పనులు చెయ్యను.. స్ట్రెయిట్ రాజకీయాలు చేస్తాను.. కేసీఆర్ కి నోటీసులు ఇస్తే జాగృతి తరపున 3 న నిరసనలు చేద్దామనుకున్నాం.. తెలంగాణ తల్లి విగ్రహం మార్చినప్పుడు.. అదానీ రేవంత్ భాయ్ భాయ్ అని నిరసనలు చేస్తారా.. పోరాడాల్సింది తెలంగాణ తల్లి విగ్రహం మీద కదా.. పార్టీని బీజేపీకి అప్పగించే కుట్రలు భారీగా జరుగుతున్నాయి.. మా నాన్న చాలా స్ట్రాంగ్ గా ఉన్నారు.. పార్టీ లో కొందరు పార్టీ నేతలు బీజేపీ లో మెర్జ్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీలో కోవర్టులు ఉన్నారు. నన్ను పార్టీ నించి ఎవరు బయటకు పంపుతారు.. నేను కాంగ్రెస్ లో చేరుతా అనేది పచ్చి అబద్ధం.. అని కవిత చెప్పుకొచ్చారు. 2013 లో తెలంగాణ కోసం ఆస్కార్ ఫెర్నాండెజ్ తో కనిపించాను.. కాంగ్రెస్ మునిగి పోయే పడవ.. దాంట్లో నేను ఎందుకు చేరుతా.. రాహుల్ గాంధీ కరెక్ట్ గా ఉంటే.. దేశానికి బీజేపీ దరిద్రం ఎందుకు ఉండేది.. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ కి ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇస్తాం.. పార్టీలో కోవర్టుకు ఎవరు.. ఎందుకు వాళ్ళను కట్టడి చేయడం లేదు.. పార్టీ పెట్టుబడిదారులు.. ఇప్పుడు రేవంత్ దగ్గరే కదా ఉన్నారు.. దగ్గర ఉన్న వాళ్లు 98 శాతం నా దగ్గరే ఉన్నారు.. కొత్త పార్టీ ఎందుకు.. ఉన్న పార్టీ ని కాపాడుకుంటే చాలు.. అమెరికాకి వెళ్లే ముందు 20 రోజుల నుంచి వరుసగా దాడి చేస్తున్నారు.. అప్పుడే చెప్పా నాపై కుట్రలు చేస్తున్నారని.. అమెరికాకి పొయ్యి వచ్చేలోపు ఆ కుట్రలు చేసేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సాంస్కృతిక విభాగమే జాగృతి.. అప్పుడు విస్తృతంగా పోరాడాం.. ఆ తర్వాత కొంత స్లో చెయ్యమని కేసీఆర్ అన్నారు.. ఇప్పుడు మళ్లీ రేవంత్ లాంటి ఉద్యమ ద్రోహి ఉండడంతో మళ్లీ ఆక్టివ్ చేస్తున్నాం.. నా నాయకుడు కేసీఆర్.. ఆయన నాయకత్వంలోనే పని చేస్తా.. మరెవరి నాయకత్వంలోనూ పని చెయ్యను. నేను ఏ తప్పు చేయలేదు.. నేనెందుకు భయపడాలి.. తప్పు చేయనప్పుడు నేను ఎవరికి తల వంచను.. నేను కన్ఫ్యూజన్ లో ఉన్నానని ఓ మీడియా రాసింది. నేను పూర్తి క్లారిటీతో ఉన్న.. కన్ఫ్యూజన్ లో ఏమీ లేను.. అని కవిత పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తో రాయభారంలో నిజమెంత..?

కేసీఆర్‌కు లేఖాస్త్రం సంధించి ధిక్కార స్వరం వినిపించిన కవిత.. కాంగ్రెస్ అధిష్ఠానంతో రాయబారం నడిపారా? ఆ పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేశారా? అనేది రాష్ట్ర రాజకీయాల్లో చర్చానీయాంశంగా మారింది. లేఖలు, లీకుల ద్వారా బీఆర్ఎస్‌లో కలకలం నెలకొన్న సమయంలోనే.. ఓ మధ్యవర్తి ద్వారా ఆమె కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సంప్రదించారని సమాచారం. ఇటీవల రెండు మూడు రోజులపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలోనే మకాం వేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే, కవిత ప్రతిపాదనను కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలు వారిద్దరి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను చేర్చుకోవడం మంచిది కాదని వారిద్దరూ అభిప్రాయపడినట్లు వివరించాయి. పార్టీలో కవితను చేర్చుకుంటే కేసీఆర్ కుటుంబ కలహాలకు కాంగ్రెస్ కారణమన్న తప్పుడు సంకేతాలు వెళతాయని చెప్పినట్లు ప్రచారం జరుగుతుంది. కానీ, ఈ విషయంపై కవిత చాలా సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. ఫేక్ వార్తలు అంటూ కొట్టి పడేశారు. అయితే, మొత్తానికి కవిత వ్యవహారం చిలిచిలికి పెనుతుఫాన్ లా మారింది. ఇప్పుడు బీఆర్ఎస్ కు కొరకరాని కొయ్యలా తయారైంది. కేసీఆర్ తన కుటుంబానికి అత్యంత సన్నిహితులైన దామోదార్ రావు, మోహన్ రావులను కవితను బుజ్జగించడానికి పంపించినా.. ఆమె ఏ మాత్రం తగ్గలేదని తెలిసింది. కవిత ఎపిసోడ్ రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందనేది హాట్ టాఫిక్ గా మారింది.



# ప్రత్యామ్నాయ వాల్వ్ ఏర్పాటు చేయాలి

➲ నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం కొనసాగుతున్న వాల్వ్ లతోపాటు ప్రత్యామ్నాయ వాల్వ్ లు ఏర్పాటు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. గురువారం బల్దియా పరిధి 24 వ డివిజన్ లోని మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద కొనసాగుతున్న వాల్వ్ మరమత్తు పనులను మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి తగు సూచనలు చేశారు. మట్టేవాడ వాటర్ ట్యాంక్ వద్ద వాల్వ్ మరమత్తులకు గురైన ప్రతి సందర్భంలో పక్కనే ఉన్న 11, 28, 29 డివిజన్ లలోని ప్రజలకు నీటి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఇందుకోసం ప్రత్యామ్నాయ వాల్వ్ ఏర్పాటు చేయడంతో పాటు పిల్లలకు ఎలాంటి ప్రమాదం కలుగకుండా వాల్వ్ పైన గ్రిల్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హబీబ్ మొజామిల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, వర్క్ ఇన్ స్పెక్టర్ లింగ మూర్తి పాల్గొన్నారు.



# టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై కలెక్టర్ సమీక్ష

**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డైరెక్టర్ ఆఫ్ టెక్స్టైల్ ధరణికాంత్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిలో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి కేఎంపీటీ జోనల్ మేనేజర్ తో పాటు హార్టికల్చర్, ఫారెస్ట్, డీఆర్ డీఓ, జీఎం ఇండస్ట్రియల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఎలక్ట్రిసిటీ శాఖల, ఉపాధి కల్పన శాఖ అధికారులు, కిటెక్స్ యంగ్ వన్ గణేష్ ఎకోటెక్ పరిశ్రమల యజమాన్యంతో సమీక్ష నిర్వహించి ఆయా శాఖలు చేయవలసిన పనులపై రివ్యూ నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి, ఉద్యోగ అవకాశాల సృష్టికి, మరియు స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమంలో కే ఎంపిటి జోనల్ మేనేజర్ స్వామి గీసుకొండ తాసిల్దార్ రియాజుద్దీన్, సంగం తాసిల్దార్ రాజ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, మే 29, 2025

# ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**వరంగల్ వాయిస్, జనగామ:** తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సమర్థంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ తో కలసి కలెక్టర్ వివిధ శాఖల జిల్లా అధికారులతో చర్చించారు. జూన్ 2న జరగనున్న వేడుకలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. కలెక్టరేట్ పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ, చెత్త తొలగింపు, పిచ్చిమొక్కల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలి, ప్రముఖులు, పుర ప్రముఖులు, అతిథులకు తెలంగాణ అవతరణ దినోత్సవ ఆహ్వాన పత్రాలు పంపాలి, ప్రోటోకాల్ ప్రకారం మీడియా, ప్రముఖుల కోసం ప్రత్యేక గ్యాలరీల ఏర్పాట్లు చేయాలి, వివిధ శాఖల తరపున ప్రణాళికాబద్ధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలి, జిల్లా అభివృద్ధిపై సందేశాలను సీపీఓ, డీపీఆర్ఓ సంయుక్తంగా తయారు చేయాలి, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేయాలి, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలి, అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచాలి, తాగునీరు, అల్పాహారం: తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి, వేదిక అలంకరణ, పూల మొక్కలు, బారికేడ్లు, తివాచీలు పటిష్టంగా ఏర్పాటు చేయాలి, గౌరవ వందనం, పోలీస్ బ్యాండ్ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి, విద్యాశాఖ ఆధ్వర్యంలో సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, బ్యాంకు లింకేజ్ ద్వారా అర్హులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ కూడా వేడుకల్లో భాగంగా జరగనుందని తెలిపారు. ఈ సమావేశంలో జనగామ ఆర్డీఓ గోపీరాం, కలెక్టరేట్ ఏవో మన్సూర్, జిల్లా విద్యా శాఖాధికారి భోజన్న, పౌర సరఫరాల అధికారి సరస్వతి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, ఉద్యానవన అధికారి శ్రీధర్ రావు, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ హుస్సేన్ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ను కలిసిన రైతు సంఘం నాయకులు



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఇటీవల మండల తహసీల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గుజ్జుల రవీందర్ రెడ్డిని గురువారం తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల వ్యాప్తంగా ఉన్న రైతు సమస్యలను తహసిల్దార్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలోనే వివిధ విభాగాల అధికారులతో చర్చించి రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు వాంకె రాజు, ఆరె సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు లోకేటి నగేష్, యూత్ నాయకులు నారగాని రాకేష్ గౌడ్, లోనే సతీష్ పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలి



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ఎత్తిచూపుతూ, ఉద్యోగుల హక్కుల కోసం ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) మీడియా సమావేశం ద్వారా తమ డిమాండ్లను వెల్లడించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేవలం 4 కోడ్లకు పరిమితం చేయడం తీవ్ర అన్యాయం అని తెలిపారు. ఇది కార్మికుల హక్కులను దెబ్బతీసే చర్యగా పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనంగా రూ.26,000 చెల్లించాలని, ప్రస్తుతంగా చెల్లిస్తున్న తక్కువ వేతనాల ద్వారా కేంద్రం, రాష్ట్రాలు శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, ఈ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా బేసిక్ వేతనం ఇవ్వాలని, ఆరోగ్య కార్డులు, ఈహెచ్ఎస్ (ఆరోగ్య బీమా పథకం) వంటి సదుపాయాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను సమర్థించేందుకు జూలై 9, 2025న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనుండగా, రాష్ట్రంలోని అన్ని 33 జిల్లాల ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యుత్ షాక్ తో ఎనిమిది పాడి గేదెలు మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్:** ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామ శివారులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తెగిపోయిన విద్యుత్ తీగలు తగిలి ఎనిమిది పాడి గేదెలు విద్యుత్ షాక్‌తో మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కాలేరు భాస్కర్, హరీష్, పెద్ద దేవేందర్, చిన్న దేవేందర్, రాజు, శివాజీ, రమేష్, రాజశేఖర్‌లకు చెందిన పాడి గేదెలు మేత మేస్తూ గ్రామ శివారులో ఉన్నప్పుడు తెగిపోయిన విద్యుత్ తీగలు తగిలి అవి అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో బాధితులు గేదెలు శవాలపై పడి విలపించారు. ఈ ప్రమాదం వల్ల రైతులకు సుమారు రూ.4 లక్షల నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. మూడు రోజుల క్రితం ఈదురు గాలులతో కూడిన వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడ్డాయని, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు నిర్లక్ష్యంగా స్పందించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే ఈ ప్రాణ నష్టానికి కారణమైందని, బాధ్యత వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో స్థానిక ఎన్నికలు జరపాలి

తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు కీలక డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇన్నాళ్లుగా ఎన్నికలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో, జూన్ చివరి వారంలో లేదా జూలై మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని, ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, అనంతరం సర్పంచ్, మున్సిపాలిటీ ఎన్నికలు ఆగస్టు 15లోపు పూర్తయ్యేలా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉభయ సభలలో బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపినంత మాత్రాన సరిపోదని, 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా తగిన చర్యలు తక్షణమే చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, గత ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు విడుదల చేయకుండా వారిని ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని ఆయన ఎత్తిచూపారు. సుమారు రూ.2000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బిల్లులు రాకపోవడంతో అనేక సర్పంచులు అప్పుల పాలై తీవ్ర ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారని, వారి బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం చిరువ్యాపారుల జోలికి రావొద్దు

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** చిరు వ్యాపారుల హక్కులను కాలరాయొద్దని, కార్మికుల జీవనాధారాన్ని కాపాడాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు. కార్మిక మాసోత్సవాల సందర్భంగా గురువారం లష్కర్ బజార్ హమాలీ అడ్డాలో నిర్వహించిన మాజీ కార్మిక విభాగ అధ్యక్షుడు ముత్తోజు సత్యనారాయణ రావు సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన తల్లి రాజేశ్వరి, భార్య నిర్మలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ "సత్యనారాయణ రావుతో నాకున్న 30 ఏళ్ల అనుబంధం ఎంతో ప్రత్యేకం. ఆయన ఆర్టీసీలో ఉద్యోగిగా ఉన్నప్పుడు కార్మిక హక్కుల కోసం తీవ్రంగా పోరాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఉద్యోగుల హక్కుల కోసం నిబద్ధతతో పనిచేశారు" అని అన్నారు. సత్యనారాయణ పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులకు అన్నదానం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ, వీధి వ్యాపారులు, చిరు వ్యాపారుల జోలికిరావద్దని, వారి హక్కులను హానిచేయరాదని హెచ్చరించారు. వీరికి చట్టపరంగా హక్కులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయని ఆయన విమర్శించారు. ఆటో కార్మికులు దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, రైతుల పక్షాన బీఆర్ఎస్ ఎల్లప్పుడూ నిలుస్తుందని హామీ ఇచ్చారు.ఈ సభలో హనుమకొండ చౌరస్తా చిరు వ్యాపారులు దాస్యం వినయ్ భాస్కర్‌ను కలిసి తమ సమస్యలు వివరించగా, ఆయన వారికి పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గొర్రె విజయ్, కార్మిక నేతలు నాయిని రవి, రవీందర్ రెడ్డి, సంజీవ్, ఇస్మాయిల్, రాజు, భిక్షపతి, శివకుమార్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుని వైద్యుల సూచనల మేరకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాయిబాబా మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ అన్నారు. గురువారం ఆదిత్య బిర్లా ఫౌండేషన్ సహకారంతో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొబైల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. డాక్టర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో సుమారు 160మందిని వివిధ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మందిర ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ నెలలో రెండుసార్లు క్రమం తప్పకుండా ఈ మొబైల్ వైద్య సేవలు మందిరంలో అందుబాటులో ఉంటాయని అవసరమైన వారు ఈ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్బు ప్రసాద్ రెడ్డి, ఫౌండేషన్ సీహెచ్ఓ నవీన్, సిబ్బంది లక్ష్మి, సరిత, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీఎంఆర్ఎఫ్ పేద,మధ్య తరగతి ప్రజలకు ఒక్క వరంగా మారిందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్,యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. గురువారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హసన్ పర్తి ప్రాంతానికి చెందిన జీర సదానందం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వచ్చిన 1,36,000 చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నట్టుగా ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్లపల్లి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డితో పాటు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి

## కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి:** కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్ బాషా రైతులకు సూచించారు. గురువారం ఆయన రఘునాథపల్లి మండలంలోని రఘునాథపల్లి, కంచనపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద నెలకొన్న ట్రాన్స్‌పోర్ట్ తదితర సమస్యలపై విచారణ జరిపారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ మోసిన్ ముజితబా, ఏపీఎం సారయ్య, ఇతర జిల్లా అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**వరంగల్ వాయిస్, ఐనవోలు:** మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయం వైభవంగా ప్రారంభమైంది. అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. దీంతో ఆలయం, పరిసర ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. 28న గణపతి పూజ ఘనంగా నిర్వహించారు.




గురువారం రాత్రి యంత్ర పత్రిష్ఠాపన శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకునే విధంగా ప్రత్యేక పూజలు, వేద పారాయణం, అన్నదానం చేయనున్నారు. గ్రామ రైతుల సారధ్యంలో, అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు చేకూరాలని ఆకాంక్షతో ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహక కమిటీ పేర్కొంది. మూడు రోజుల వేడుకల్లో ప్రతి ఇంటి మహిళలు, కుటుంబ సభ్యులు, బంధువులు హాజరై ఈ వేడుకను ఘనంగా జరిపించి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

# ఘనంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ వాయిస్, రంగశాయిపేట :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రంగశాయిపేటలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీనియర్ నాయకులు అయిన బెల్లంకొండ రమేష్ టీపీటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు హక్కుల కోసం, వారి సంక్షేమానికి కృషి చేస్తూ ఉన్నటువంటి సంస్థ ఒక టీపీటీఎఫ్ మాత్రమేనని, ఉపాధ్యాయులకు సంఘం పెట్టుకునే హక్కును కల్పించినటువంటి చరిత్ర టీపీటీఎఫ్ సొంతమని, నేడు ఉన్నటువంటి అన్ని సంఘాలకు మాతృ సంస్థ టీపీటీఎఫ్ అని టీపీటీఎఫ్ ద్వారానే భవిష్యత్తులో కూడా అన్ని సమస్యలు పరిష్కరించడానికి వీలవుతుందన్నారు. ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో టీపీటీఎఫ్ లో చేరి బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించుకోవాలంటే పోరాటాలే శరణ్యమని, గతంలో అనేక పోరాటాలు చేసి అనేక హక్కులు సాధించుకున్నామని, ప్రస్తుత పాలకులు ఉపాధ్యాయుల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తూ ఉపాధ్యాయులను ప్రజల నుంచి దూరం చేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఉపాధ్యాయులు తమకు న్యాయంగా రావలసిన పీఆర్సీ, డీఏలను అడిగితే సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నన్ను కోసుకొని తింటారా అని ఎగతాళిగా మాట్లాడడం తన స్థాయిని దిగజార్చుకోవడమేనన్నారు. వెంటనే ఉపాధ్యాయులకు పీఆర్సీ ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు ప్రకటించాలని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని పత్రిక పూర్వ సంపాదకులు బైరి స్వామి, పూర్వ వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు వి.సోమేశ్వర రావు, పూర్వ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షులు జె.స్వామి, ఎండీ ముజాహిద్దీన్, జిల్లా కార్యదర్శులు బి.పూర్ణచందర్, పి.సురేష్ బాబు, బి.ప్రసాద్, మండల బాధ్యులు జి.రాజేష్, పి.మల్లికార్జున్, డి.రమేష్, జి.దినేష్, ఎం.నారాయణరెడ్డి, ఇంకా టీపీటీఎఫ్ కార్యకర్తలు డి.అశోక్, సీహెచ్. రాజలింగం, నైమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## ◆ పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** పట్టణంలోని 8, 27వ వార్డుల్లోని జవహర్ నగర్ కాలనీలో గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ ఆధ్వర్యంలో "జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్" రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాలనీలోకి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానికులు, నాయకులు ఘనంగా శాలువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ చిత్రాలకు పూలమాలలతో నివాళి అర్పించి, రాజ్యాంగ పీఠికను ముందు ఉంచి ప్రజలతో పాటు రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజల్లో రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచేందుకు ఈ పాదయాత్రలు నిర్వహిస్తున్నామని అన్నారు. దేశంలో పేదలు, బలహీన వర్గాలు తమ హక్కులను పొందడంలో ఇంకా అనేక ఆటంకాలు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం పెద్దల కోసం కాకుండా సామాన్య ప్రజల కోసం పనిచేయాలన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాకుండా, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి మహనీయుల ఆలోచనలతో



రూపొందిన పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ ఖండించాలని చూస్తోందని, అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని విమర్శించారు. పాదయాత్ర సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, మున్సిపల్ అధికారులను ఆ సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. అలాగే, పాదయాత్ర సమయంలో జవహర్ నగర్ కాలనీలో నిర్మించిన కొత్త రేషన్ షాపును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, దొడ్డు బియ్యం అక్రమాలను అరికట్టేందుకు, పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్ల మధ్య ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ ఉన్నామన్నారు. అంతేగాక, జవహర్ నగర్ కాలనీలోని పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ నిధులతో రూ.2 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మంచి నీటి బోరు మోటారును స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చూడటమే తన ప్రధాన కర్తవ్యమని చెప్పారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

## ■ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని,ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.గురువారం బాలసముద్రంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో 93మంది లబ్ధిదారులకు 37 లక్షల 43 వేల 5 వందల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందన్నారు. స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో చికిత్స పొంది మా కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి పార్టీలను చూడకుండా వారికి సహాయం అందిస్తున్నామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ఓసీ ద్వారా కార్పొరేటర్ స్థాయి



వైద్య సేవలను అందిస్తున్నామన్నారు.విద్యా,వైద్యం సమాపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, మే 29, 2025

# అంతరాలు లేని విద్య, సమాజం టీపీటీఎఫ్ లక్ష్యం

◆ ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వరంగల్ వాయిస్, జనగామ:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని జనగామ జిల్లా కార్యాలయం ఉమాపతి భవన్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.నరసింహారెడ్డి పాల్గొని టీపీటీఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. సభలో ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి 15శాతం బడ్జెట్ కేటాయిస్తామని ప్రకటించిన ప్రభుత్వమే ఇప్పుడు దాని సగం కూడా అందించకపోతున్నదని విమర్శించారు. ప్రతి ప్రభుత్వ మార్పు తర్వాత కొత్త తరహా పాఠశాలలు ఏర్పాటు చేస్తూ, ఇప్పటికే ఉన్న పాఠశాలల్ని నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితిని ఆవేదనతో చెప్పారు. సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్స్ వంటి కొత్త విద్యా వ్యవస్థల ఏర్పాటుతో పిల్లల్ని ఎక్కడి నుంచి తీసుకురావాలో అనే సందేహాన్ని వ్యక్తం చేశారు. గ్రామీణ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోతే, పట్టణాల్లో భారీ భవనాల నిర్మాణం విద్యా హక్కును నీరుగార్చడమేనని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. సమస్యలు చెబితే ముఖ్యమంత్రి అసహనం చూపడం అన్యాయం అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్ మాట్లాడుతూ అంతరాలు లేని విద్య, అంతరాలు లేని సమాజం టీపీటీఎఫ్ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. 1944లో ఏపీటీఎఫ్‌గా ఏర్పడి, 1983లో తెలంగాణలో విస్తరించిన ఈ సంఘం, రాష్ట్ర ఏర్పాటుతో 2014లో టీపీటీఎఫ్‌గా మారిందన్నారు. సమాన నాణ్యత గల విద్య అందించాలనే ఉద్దేశంతో కామన్ స్కూల్ విధానం కోసం ఈ సంఘం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. టీపీటీఎఫ్ ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసి, వారి సంక్షేమానికి రాజీలేని విధంగా పనిచేస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు ఎన్.ఎన్.రాజు మాట్లాడుతూ టీపీటీఎఫ్ కేవలం ఉపాధ్యాయ సంక్షేమంలో మాత్రమే కాదు, అనేక సామాజిక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ కోసం ప్రజల్లో చైతన్యం కలిగించడంలో భాగస్వామిగా నిలిచి, జాక్‌తో కలిసి అనేక పోరాటాలు చేశామన్నారు. కోవిడ్ సమయంలో, ఆర్థిక సహాయం, నిత్యావసరాలు అందజేసి సామాజిక బాధ్యతను చాటిన సంఘంగా టీపీటీఎఫ్ నిలిచిందన్నారు. ఆర్టీసీ కార్మికులు, సర్వశిక్షా అభియాన్ ఉద్యమాలకు సంఘం పూర్తి మద్దతు ఇచ్చిందని, పోలీసుల దాడులు, లాఠీ ఛార్జీలు ఎదుర్కొన్న నాయకుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ వేడుకలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంకుషావలి, బి.లక్ష్మయ్య, శ్రీరామ్, రాజారెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ రెడ్డి, లక్ష్మణ్ జీ, రాజేంద్రకుమార్, దూడల రమేష్, వరప్రసాద్, గణేష్, రాజయ్య, కనకయ్య, నరసింహ నాయక్, శ్రీనివాస్, మధు శివ, శ్రీధర్, కాసిం, కవిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు డి. నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# వైభవంగా టీపీటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రాథమిక ఉపాధ్యాయుల ఫెడరేషన్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దంతాలపల్లి మండల వనరుల కేంద్రంలో టీపీటీఎఫ్ జెండాను మండల అధ్యక్షుడు తాలూరి రవీందర్ ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై పెద్ద మాటలు చెప్పినా, ఆచరణలో మాత్రం తగిన నిధులను కేటాయించడంలో వెనుకడుగు వేస్తోందని విమర్శించారు. "మేనిఫెస్టోలో విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి, దాని సగమే ఇవ్వడం మాటలకు, చేతలకు పొంతనలేదనే అంశాన్ని వెల్లడిస్తోంది," అని రవీందర్ అన్నారు.మండల ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ మాట్లాడుతూ ప్రతి సారి ప్రభుత్వం మారినప్పుడు కొత్త తరహా పాఠశాలలను స్థాపిస్తూ ఇప్పటికే ఉన్న ప్రభుత్వ బడులను నిర్లక్ష్యం చేయడం నైతికంగా తప్పుడు పని అన్నారు. "సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కూల్స్ కోసం పిల్లలను ఎక్కడి నుండి తెస్తారు? గ్రామీణ పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా పట్టణాల్లో భారీ భవనాలు నిర్మించడం విద్యా హక్కుకు విరుద్ధంగా మారుతోంది," అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు విద్యారంగ సమస్యలతో ఒత్తిడిలో ఉంటే, వారు విద్యార్థులపై పూర్తిగా దృష్టి సారించలేరని, అందువల్ల ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని టీపిటీఎఫ్ నాయకులు సూచించారు. ముఖ్యమంత్రి ఉద్యోగులకు హామీగా చెప్పిన 'ఏడో గ్యారంటీ'ని మరచిపోయినట్టుగా మాట్లాడడం సరైన వ్యవహారశైలి కాదన్నారు. ప్రభుత్వ బడుల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తి స్థాయిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు ఉపాధ్యాయులవి మాత్రమే కాదు, పేద ప్రజలవీ అని, వాటి భద్రతా బాధ్యత మొత్తం ఉపాధ్యాయులపై వేయడం అన్యాయం అని రవీందర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల సీనియర్ నాయకులు డి.నగేష్, రామ్మూర్తి, తోట రమేష్ పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, వరంగల్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు కనీస మద్దతు ధర (MSP) గణనీయంగా పెంచుతూ, భారీగా నిధులు కేటాయించిన నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైరి నాగరాజు ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వరి క్వింటాల్‌కు రూ. 2,369 మద్దతు ధరగా నిర్ణయించబడగా, మొత్తం రూ.2.70 లక్షల కోట్ల నిధులు కేటాయించారు. రైతుల పెట్టుబడిపై 50 శాతం లాభం లభించేలా వడ్డీ రాయితీ కోసం రూ.15,642 కోట్ల నిధులు విడుదల చేశారు. గతేడాదితో పోలిస్తే ఎంఎస్పీపెరుగుదల నువ్వులు క్వింటాల్‌కు రూ.579, పత్తి రూ.589, రాగి రూ.596, నైజర్ సీడ్ రూ.820 గా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, పాక్స్ చైర్మన్ బుద్దే శ్రీనివాస్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి దేవేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, మాచర్ల దీన్ దయాల్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ నేతలు



**వరంగల్ వాయిస్, శాయంపేట:** శాయంపేట మండల కేంద్రంలో గిద్దమారి కవిత–సురేష్ దంపతుల కూతురు అవంతిక సారీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన చిన్నారి ఆశీర్వాద కార్యక్రమంలో పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషిదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ రాయరాకుల మొగిలి, అసెంబ్లీ కన్వీనర్ మోరె రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు ఉప్పు రాజు, వనం దేవరాజు, రమణారెడ్డి, విజయ్, మనోహర్ రెడ్డి, ఎర్ర రాకేష్ రెడ్డి, మహేష్, శివ, చంద్రమౌళి, నవీన్, సాంబయ్య తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# 31న చలో వరంగల్



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని కటాక్షపురంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పెండ్యాల బిక్షపతి మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఆత్మకూరు మండల ఇన్‌ఛార్జి జిల్లాల మురళి మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈ నెల 27న పద్మశ్రీ పురస్కారం స్వీకరించిన అనంతరం మొదటిసారిగా తెలంగాణలోని ఓరుగల్లు (వరంగల్) ప్రాంతానికి పర్యటన చేయనున్న నేపథ్యంలో మే 31న చలో వరంగల్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్టు తెలిపారు. మాదిగలు, మాదిగ ఉప కులాల ప్రజలు పెద్ద సంఖ్యలో మే 31న ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద హాజరయ్యేలా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వరంగల్‌లోని కాళోజి కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సమావేశం జరగనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మంద రవి మాదిగ, మండల ఉపాధ్యక్షులు కలకోట్ల రాజేష్ మాదిగ, మాదిగ రాజు, మొగిలి పాల్గొన్నారు.

# మిల్లర్ల దోపిడీ అరికట్టాలి



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి, హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో వరి ధాన్యం సేకరణ, వర్షాకాలం వ్యవసాయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూ భారతి, వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చ జరిగింది. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, తమ నియోజకవర్గంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న అవ్యవస్థలు, రైస్ మిల్లర్ల దోపిడీ, రైతులు పడుతున్న కష్టాలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మిల్లర్ల దోపిడీని అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# ఘనంగా ఏఎంసీ చైర్మన్ పెళ్లిరోజు వేడుకలు



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ పెళ్లిరోజు సందర్భంగా వన ప్రేమికుడు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలయి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు గాజుల రమేష్, బైరి మురళి, పూలుగుల మాధవరెడ్, కోయ్యేడి సంపత్, రామగోని శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫణీందర్ రెడ్డికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, హైదరాబాద్:** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో టీజీఎస్ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఫణీంద్ర కుమార్ ను హైదరాబాద్‌లోని కోఠి హెడ్ ఆఫీస్‌లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ కు శాలువా కప్పి, భోకే ఇచ్చి సన్మానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలను పంచడం జరిగింది.ఇదే సందర్భంలో రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ ఫార్మసీ ఆఫీసర్ల సమస్యలపై వినతి పత్రం అందజేసి, వాటిపై చర్చలు జరిపారు. రాష్ట్రంలోని అన్ని సెంట్రల్ మెడిసిన్స్ స్టోర్లలో సీనియర్ ఫార్మసీ ఆఫీసర్లు, జిల్లా ఫార్మసీ ఆఫీసర్లను నియమించాలన్న డిమాండ్‌ను మేనేజింగ్ డైరెక్టర్‌కు వినిపించారు. దీనిపై స్పందించిన ఫణీంద్ర కుమార్, ఈ విషయంలో సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని సీఎంఎస్‌లలో సీనియర్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్లను నియమించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.కౌటిల్య, జనరల్ మేనేజర్ రుక్మా రెడ్డిలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్, రాష్ట్ర కోశాధికారి జి.యాదయ్య, కార్యదర్శి దేవం భట్ల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు శ్రీశైలం, అలీ, మహిళా నాయకులు మాధవి, రాధిక, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట:** రైతులే దేశానికి వెన్నెముకగా నిలుస్తున్నారని, వారి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా పని చేస్తోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి తెలిపారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో కీలక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన చెప్పారు. ముఖ్యంగా 16 రకాల పంటల మద్దతు ధరలను పెంచడమే ఇందుకు ఉదాహరణ అని తెలిపారు.ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6,000 నేరుగా వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతోందని చెప్పారు. రైతులకు అవసరమైన ఎరువులు సబ్సిడీపై అందించడమే కాకుండా, నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను తీసుకురావడం ద్వారా వ్యవసాయాన్ని మరింత సమర్థవంతంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. అలాగే, పంటల నష్టాలకు భరోసా ఇచ్చేలా పీఎం ఫసల్ బీమా యోజనను అమలు చేయడం, కూలి రైతుల కోసం లేబర్ బీమా కార్డులు ఇవ్వడం, రైతులపై ఉన్న రుణభారాన్ని తగ్గించేందుకు ₹18,000 కోట్లు కేటాయించడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు 'కిసాన్ విశిష్టత కార్డు' కోసం తమ వివరాలను గ్రామ వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాల ఫలాలను రైతులు పొందాలంటే ఇది అవసరమని చెప్పారు.

# ఘనంగా కొండా దంపతుల పెళ్లిరోజు వేడుకలు

◆ పేదలకు కుట్టు మిషన్లు, కార్మికులకు బట్టల పంపిణీ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ చౌరస్తాలో ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ నేత గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, పేద కుటుంబాలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా వరంగల్ నగరపాలక సంస్థ పరిధిలో పని చేసే సుమారు 1000 పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం 'మహా అన్నదాన' కార్యక్రమాన్ని గోపాల నవీన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన, కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు. ప్రజల పట్ల వీరి సేవా దృక్పథం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాస్, జారతి రమేష్, కత్తెరశాల వేణుగోపాల్, మడిపల్లి కృష్ణ, మోసిన్ భాషపాక సదానందం, తోట వేణు, కురిమిల్ల సంపత్, మబ్బు ప్రవీణ్, కూరగాయల మార్కెట్ వాణిజ్య సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్, కత్తెరశాల శ్రీధర్, కోడం శివకృష్ణ పాల్గొన్నారు. అలాగే, కార్పొరేటర్లు బసవరాజ్, కుమార్ స్వామి, గుండు చందనా, పూర్ణచందర్, ముష్కమల్ల అరుణ, సుధాకర్, భోగి సువర్ణ, సురేష్, వాస్కుల బాబు, బాల్నే సురేష్, మాజీ కార్పొరేటర్లు కెడల పద్మ, బాసాని శ్రీనివాస్, ఎలగం సత్యనారాయణ, మహిళా నాయకురాలు సునీత, ధనలక్ష్మి, రాజమణి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# ముగిసిన వేసవి యోగా శిక్షణ శిబిరం



**వరంగల్ వాయిస్, రంగసాయిపేట:** వరంగల్ నగరంలోని రంగసాయిపేట 42వ డివిజన్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వేసవి యోగా శిక్షణ శిబిరం గురువారం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ తహసీలద్ార్ మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ, "యోగ శరీరానికి మాత్రమే కాకుండా మనసుకూ ఆరోగ్యాన్ని అందిస్తుంది. ప్రతి రోజు కనీసం 30నిమిషాలు యోగా, ధ్యానం చేస్తే జ్ఞాపకశక్తి మెరుగవుతుందని తెలిపారు. డాక్టర్ మైదం రాజు మాట్లాడుతూ "ఈ శిక్షణ శిబిరంలో రోజూ పాల్గొన్న పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. యోగా అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ కె.చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ "శిబిరంలో మీరు నేర్చుకున్న యోగాసనాలను ప్రతిరోజూ ఇంట్లో కూడా పాటించండని పిలుపునిచ్చారు.యోగ గురువు బొలిశెట్టి కమలాకర్ మాట్లాడుతూ "గత 35 ఏళ్లుగా రంగసాయిపేటలో ప్రతి వేసవిలో యోగా శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం. ఈ సంవత్సరం కూడా దాదాపు 100 నుంచి 150 మంది పిల్లలు పాల్గొన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ శిబిరం ప్రతి సంవత్సరం విజయవంతంగా జరుగుతోంది" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు కైలాస్ యాదవ్ హాజరయ్యారు. అలాగే, లయన్ డాక్టర్ కే.రాజేశ్వరి, వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ కోశాధికారి పాకాల రవీందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు మండల నరసింహ రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రావుల బాలరాజు, యోగా కోచ్‌లు కోట రజిత, మహమ్మద్ పాషా, వడ్లకొండ ప్రేమలత, సానం మౌనిక, అడుప జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ పాషా, తీగల శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చోరీ కేసును చేధించిన పోలీసులు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు:** ఇండ్లకు తాళాలు వేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన సమయంలో చోరీలకు పాల్పడి జల్సాలు చేస్తున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు వివరాలు వెల్లడించారు. ఏసీపీ మాట్లాడుతూ పెద్దాపూర్ గ్రామానికి చెందిన చీకటి పద్మ ఇంట్లో ఈ నెల 25న రాత్రి సమయంలో అర్ధరాత్రి చోరీ జరిగింది. ఈ ఘటనలో రెండు కిలోల వెండి ఆభరణాలు, 8.5 గ్రాముల బంగారాన్ని నిందితుడు అపహరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ఆధునిక టెక్నాలజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టి పాత నేరస్థులను విచారించగా, చోరీకి సంబంధించి నిందితుడు నాగనబోయిన శివరాజ్ అని గుర్తించారు. శివరాజ్ బాధితుల ఇంట్లో బీరువా తుంచి మొత్తం ఐదు గ్రాముల బంగారు కమ్మలు, 2.5 గ్రాముల మాటీలు, ఒక గ్రాము రింగు, 50 తులాల వెండి కడియాలు, మరో 50 తులాల జత కాళ్ల కడియాలు, 30 తులాల పోలాడుకలు, 20 తులాల కాళ్ల పట్టీలు, 10 తులాల గొలుసు, మొత్తం రెండు కేజీల పైచిలుకు వెండి ఆభరణాలను అపహరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు గతంలో కూడా పలు నేరాలకు పాల్పడినట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసును చేధించడంలో హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి, కే.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు, ఆత్మకూర్ సీఐ సంతోష్ మరియు పరకాల ఏసీపీ సతీష్ బాబు కీలక పాత్ర పోషించారు. వారిని అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా జన పోరాట సమితి ద్వితీయ వార్షికోత్సవ సభ





**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని కట్ర్యల గ్రామంలో జన పోరాట సమితి ద్వితీయ వార్షికోత్సవ సభ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి మొండెడ్ల రమేష్ అధ్యక్షత వహించగా, జన పోరాట సమితి వ్యవస్థాపకుడు బొడ్డు భరత్, ప్రధాన కార్యదర్శి దేవి సాంబరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, మెరుగైన వైద్యం, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు ఒక హద్దు వరకే ఉండాలని, అభివృద్ధికి ఉపయుక్తమైన రంగాలైన విద్య, వైద్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సభలో ఎండీ షాభిమ్, కే.సమ్మయ్య, వంశీ, మండే కొమ్మల్లు, సంజీవ, యస్విన్, వెంకట్, రాజశేఖర్, రాజేందర్, మల్లికార్జున్, కృష్ణ రెడ్డి, సుమలత, రాధికా, కొమురమ్మ, లావణ్య, సబిత, రాజేశ్వరి, విజయ, కవిత, సుగుణ, మాదవి, స్నేహలత, రజిత పాల్గొన్నారు.

# పవన్ తపన

## ఏకబిగిన నాలుగు గంటలు డబ్బింగ్

అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సినిమాల వేగాన్ని పెంచారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్ పూర్తి కాగా, ఇందుకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేశారు. ఇందుకోసం నాలుగు గంటలు ఏకబిగిన డబ్బింగ్ చెప్పేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం అప్‌డేట్‌ను పంచుకుంది. హరి హర వీరమల్లు' డబ్బింగ్‌ను అన్‌స్టాపబుల్ ఫోకస్, ఫైర్‌తో పవన్‌కల్యాణ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేశారు. పవర్ తుపానుకు సిద్ధంగా ఉండండి. జూన్ 12న మీ ఉత్తేజం ఉరకలేస్తుంది' అని చిత్రబృందం పేర్కొంది. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో పవన్‌కల్యాణ్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. కొన్నేళ్లుగా వాయిదా పడుతూ వచ్చిన ఈ చిత్రం ఎట్టకేలకు పూర్తయింది. క్రిష్, జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1– స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది.





## మహేశ్ ఖలేజా రీ రిలీజ్

మహేశ్ బాబు కెరీర్‌లో భారీ అంచనాల మధ్య విడుదలై బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టిన సినిమాల్లో ఖలేజా ఒకటి. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం మే 30న రీ రిలీజ్ కానుంది. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా దీనిని రీ రిలీజ్ చేస్తున్నారు. సినిమా విడుదలైన చాలా ఏండ్లు అయినప్పటికీ ఈ చిత్రానికి సెఫరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. రీ రిలీజ్‌పై ప్రీ సేల్స్ అంశంలో సరికొత్త బెంచ్‌మార్క్ నమోదు చేసి అభిమానుల్లో మరింత క్యూరియాసిటీని పెంచేస్తుంది. ఈ చిత్రంలో అనుష్కా శెట్టి, ప్రకాశ్ రాజ్, బ్రహ్మానందం, అలీ, సునిల్ ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## హోంబలే ఫలిమ్స్‌తో హృత్రిక్ రోషన్ జోడీ

కేజీఎఫ్, కాంతార, సలార్ వంటి భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో పాన్ ఇండియా స్థాయిలో అగ్ర నిర్మాణ సంస్థగా ఎదిగిన హోంబాలే ఫిలిమ్స్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్‌తో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్‌ను ప్రకటించింది. సోషల్ మీడియా ఖాతాలో ఈ విషయాన్ని వెల్లడిస్తూ, హృతిక్ రోషన్‌కు ఘనంగా స్వాగతం పలికింది. హృతిక్ రోషన్ కూడా ఈ భాగస్వామ్యం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. హృతిక్ రోషన్ ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో కలిసి 'వార్ 2' సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు, హోంబాలే ఫిలిమ్స్ కూడా 'కాంతార: చాప్టర్ 1', ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న 'డ్రాగన్' వంటి ప్రతిష్టాత్మక చిత్రాలతో బిజీగా ఉంది. ఈ కొత్త ప్రాజెక్ట్ భారతీయ సినిమా పరిశ్రమలో కొత్త సంచలనం సృష్టించడం ఖాయమని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# గద్దర్ అవార్డుల ప్రకటన










- **ఉత్తమ చిత్రంగా కల్కి మూవీ**
- **ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్**
- **ఉత్తమ నటిగా నివేదా థామస్**
- **ఉత్తమ గాయనిగా శ్రేయా ఘోషాల్**
- **అవార్డుల వివరాలు ప్రకటించి జయసుధ, దిల్‌రాజ్**

గద్దర్ అవార్డుల విభాగంలో ఉత్తమ చిత్రంగా కల్కి, ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్, ఉత్తమ నటిగా నివేదా థామస్, ఉత్తమగాయనిగా శ్రేయా ఘోషల్ ఎంపికలయ్యారు. తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ప్రకటించింది. ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో 2024కు సంబంధించిన అవార్డులను ప్రకటించారు. మొత్తం 1248 నామినేషన్లను పరిశీలించిన కమిటీ–.. విజేతలను ఎంపిక చేసింది. తెలంగాణ యుద్ధ నౌక, దివంగత ఉద్యమ నేత గద్దర్ పేరు మీద.. సినీ రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ఈ అవార్డులు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. గతంలో ఉన్న నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా తొలిసారి గద్దర్ అవార్డులు అందజేయనున్నారు. ఉత్తమ నటుడిగా అల్లుఅర్జున్, ఉత్తమ చిత్రంగా కల్కి సినిమాను కమిటీ ఎంపిక చేసింది. ప్రముఖ నటి జయసుధ నేతృత్వంలో సినీ అవార్డుల జూరి ఏర్పాటు–అయ్యింది. ఈ క్రమంలో గురువారం ఉదయం గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల వివరాలను అవార్డుల కమిటీ– చైర్మన్ జయసుధ ప్రకటించారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం అవార్డులను ఇవ్వబోతోందని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలు లేకుండా పారదర్శకంగా అవార్డులను ఎంపిక చేశామని జయసుధ చెప్పారు. అవార్డులు తమకు బూస్ట్ ఇస్తాయని.. ప్రభుత్వం తమకు ఫుల్ ఫ్రీడమ్ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , భట్టి విక్రమార్క , కోమటిరెడ్డి , దిల్ రాజుకు ధన్యవాదాలు తెలియజేశారు. 14 ఏళ్ల అనంతరం అవార్డులు ఇవ్వటం సంతోషమన్నారు. బెస్ట్ ఆఫ్ బెస్ట్ కే అవార్డులు వస్తున్నాయని అన్నారు. జూన్ 14న హైటెక్స్‌లో అవార్డుల ప్రదానం జరుగుతుందన్నారు. అలాగే 2014–23 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులను త్వరలో ప్రకటిస్తామన్న జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడిరచారు.

గద్దర్ అవార్డులు దక్కిన వివరాలు ఇలా ఉన్నాయి.


ఉత్తమ చిత్రం – కల్కి, ఉత్తమ రెండో చిత్రం – పొట్టేల్,
ఉత్తమ మూడో చిత్రం – లక్కీభాస్కర్
ఉత్తమ నటుడు – అల్లు అర్జున్ (పుష్ప–2)
ఉత్తమ నటి – నివేదా థామస్ (35 చిన్న కథకాదు)
ఉత్తమ డైరెక్టర్ – నాగ్ అశ్విన్ (కల్కి) ఉత్తమ సహాయ నటుడు – ఎస్‌జే సూర్య (సరిపోదా శనివారం)
ఉత్తమ సహాయ నటి – శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్‌బ్యాండ్)
ఉత్తమ హాస్యనటుడు – సత్య, వెన్నెల కిషోర్ (మత్తు వదలరా) ఉత్తమ సంగీత దర్శకుడు – బీమ్స్ (రజాకార్) ఉత్తమ స్టోరీ రైటర్ – శివ పాలడుగు, ఉత్తమ స్క్రీన్ ప్లే – వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్) ఉత్తమ గాయకుడు – సిద్ద్ శ్రీరామ్ (ఊరుపేరు భైరవకో) ఉత్తమ గాయని – శ్రేయా ఘోషల్ (పుష్ప–2) ఉత్తమ కొరియోగ్రాఫర్ – గణేష్ ఆచార్య (దేవ) స్పెషల్ జ్యూరీ అవార్డు – దుల్కర్ సల్మాన్ (లక్కీభాస్కర్) స్పెషల్ జ్యూరీ అవార్డు – అనన్య నాగళ్ల (పొట్టేల్) బెస్ట్ డెబ్యూ ఫిల్మ్ డైరెక్టర్ – యధువంశీ (కమిటీ– కుర్రాళ్లు) 2024 ఉత్తమ బాలల చిత్రం – 35 చిన్న కథకాదు, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్ – హెరిటేజ్–హిస్టరీ విభాగం – రజాకార్, నేషనల్ ఇంటెగ్రిటీ– సోషల్ అప్‌లిఫ్ట్ విభాగం – కమిటీ– కుర్రాళ్లు

### గద్దర్ అవార్డులతో చిత్ర సంస్థల అభినందనలు

తెలంగాణ ప్రభుత్వానికి టాలీవుడ్ నిర్మాణసంస్థలు కృతజ్ఞతలు తెలిపాయి. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం గద్దర్ అవార్డును ప్రకటించింది. ఇందులో పలు సినిమాలు అవార్డులను సొంతం చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా నిర్మాణసంస్థలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్టులు పెట్టాయి. సీఎం రేవంత్‌రెడ్డికి దర్శక, నిర్మాతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ అవార్డుల్లో లక్కీ భాస్కర్ సినిమా హవా చూపింది. ఏకంగా నాలుగు అవార్డులను (ఉత్తమ చిత్రం, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్‌ప్లే, ఉత్తమ ఎడిటర్) సొంతం చేసుకుంది. ఇది టీమ్‌కు ఎంతో గర్వకారణమని నిర్మాణసంస్థ పేర్కొంది. ఈ సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. అలాగే తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఉత్తమ చిత్రంగా 'కల్కి 2898 ఏడీ' అవార్డును సొంతం చేసుకుంది. దీనిపై నిర్మాణసంస్థ వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది. చిత్ర బృందాన్ని ప్రోత్సహించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఉత్తమ పరిచయ దర్శకుడిగా 'కమిటీ– కుర్రాళ్లు'కు గాను యధువంశీ అవార్డును సొంతం చేసుకున్నారు. వంశీకి అవార్డు ఇచ్చినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్







చెబుతూ నిర్మాణ సంస్థ పింక్ ఎలిఫెంట్ పిక్చర్ పోస్ట్ పెట్టింది. 'కమిటీ– కుర్రాళ్లు టీమ్‌కు ఇదో ఒక మైలురాయి. తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మా కృతజ్ఞతలు. మా శ్రమను గుర్తించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఈ గుర్తింపు మా గౌరవాన్ని మరింత పెంచిందని పేర్కొంది. ఇక 'ఆయ్' సినిమా ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రంగా నిలిచింది. దీంతో చిత్రబృందం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేమని పేర్కొంది.

# రూ.35కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం

- నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ఉండకుండా చర్యలు
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ఉండకుండా రూ.35కోట్లతో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రకటించారు. జఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలో రూ.2.29 కోట్ల వ్యయతో నిర్మించనున్న 33/11కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమి పూజ చేశారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ 10 ఏళ్లు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకోని వారు 18నెలలలోనే హామీలు నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. రానున్న మూడు సంవత్సరాల్లో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని ఆయన ప్రకటించారు. అదే విధంగా రైతులకు, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలనే ఉదేశ్యంతో నియోజకవర్గంలో 33/11కేవి, 132/33 కేవి సబ్ స్టేషన్లు, డివిజనల్ ఆఫీస్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణాన్ని నాలుగు నెలలలో పూర్తి చేసి సాగరం గ్రామ ప్రజలకు దసరా కానుకగా అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. సాగరం గ్రామానికి బీటి రోడ్డు నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఉందని అతి త్వరలోనే గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు బీటి రోడ్డు మంజూరు చేయిస్తానన్నారు. అలాగే గ్రామంలో రూ.30లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు మంజూరు చేస్తానన్నారు. గ్రామంలో 16ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎవరైనా డబ్బులు అడిగేతే నాకు చెప్పండని వారి సంగతి నేను చూసుకుంటానని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా విద్యుత్ సమస్యలు ఉండకూడదన్నారు. రైతులకు, నియోజకవర్గ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడానికి విద్యుత్ శాఖ ద్వారా లో ఓల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.

రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉండి అభివృద్ధిని పట్టించుకోనివారు, అవినీతి అక్రమాలకు పాల్పడిన వారు, కుటుంబమే పరమావధిగా వేల కోట్ల ఆస్తులు, వందల ఎకరాల భూములు సంపాదించిన వారు ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18నెలలోనే ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే మూడేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటుందని వెల్లడించారు. ఐదు ఏళ్లు పూర్తి అయ్యాక ప్రజలే నిర్ణయిస్తారని.. మీరు ఎందుకు తొందరపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలయ్య, విద్యుత్ శాఖ ఎస్సీ, డీఈ, తహసీల్దార్, ఎంపీడీఓ, విద్యుత్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష

- పాల్గొన్న ఇంచార్జి మంత్రి పొంగులేటి, సురేఖ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులపై జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ఐడీఓసీ సమావేశ మందిరంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన సమీక్ష చేపట్టారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు ఇతర జిల్లా అధికారులతో కలిసి వరి ధాన్యం సేకరణ, వ్యవసాయం, వర్షాకాలం వ్యవసాయం ముందస్తు ప్రణాళిక, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వరంగల్ ఎయిర్ పోర్ట్ ఏర్పాట్లపై వివరాలను సేకరించారు. జూన్ 2న నిర్వహించాల్సిన రాష్ట్ర అవతరణ దినోత్సవంపై సమీక్షించారు. ఎక్కడెక్కడ ఏఏ కార్యక్రమాలు నిర్వహించాలన్న విషయంపై చర్చించారు. అదే విధంగా ఎరువులు, విత్తనాల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నాసిరకం, నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఇంచార్జి మంత్రి సూచించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ప్రభుత్వ విప్ మురళీ నాయక్, ఎమ్మెల్యేలు యశస్వినీ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా, సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, భూపాలపల్లి నియోజకవర్గంలో వరి ధాన్యం సేకరణ, రైస్ మిల్లర్ల దోపిడీ, రైతుల పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకుపోయారు. ఇందిరమ్మ ఇండ్ల అనుమతులపై జరిగిన చర్చలో వివిధ జిల్లాల కలెక్టర్లపై మంత్రి పొంగులేటి అసహనం, ఆగ్రహం వ్యక్తం చేశారు.



# మహిళల ఆర్థికాభివృద్ధికి డెయిరీ ఏర్పాటు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
- హనుమకొండ కలెక్టరేట్ లో పాల ఉత్పత్తిదారులతో సమావేశం

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల నియోజకవర్గంలోని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకే డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రకటించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు పి.ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద సమక్షంలో పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి మహాజన సభను నిర్వహించారు. ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళా డెయిరీ ఏర్పాటుకు కృషి చేస్తున్న రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తాయన్నారు. మహిళలు ఐక్యంగా ఉంటూ అనేక రంగాల్లో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. మహిళా డెయిరీ ఏర్పాటుతో మహిళలు అభివృద్ధి సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పరకాల మహిళ పాల డెయిరీ ని విజయవంతంగా నిర్వహిస్తూ జిల్లాతో పాటు ఇతర జిల్లాలకు కూడా మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. మహిళలు తమ సత్తా నిరూపించుకోవడానికి ఇదొక మంచి అవకాశం అన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. ములుకనూర్ మాదిరిగా పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదన్నారు. తపన, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే అన్నీ సాధ్యమవుతాయన్నారు. డెయిరీ ఏర్పాటుకు జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ (ఎన్డీడీ) సహకారం ఉంటుందన్నారు. వారం రోజుల్లో నూతన కమిటీ ఏర్పాటు కావాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ డెయిరీ నిర్వహణలో ప్రారంభంలో కొంత కష్టం ఉన్నప్పటికీ, హార్డ్ వర్క్ చేసి డెయిరీని విజయవంతంగా నిర్వహించాలన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పాల డెయిరీ నిర్వహణను మహిళలు ఛాలెంజ్ గా తీసుకోవాలన్నారు. మహిళలు క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. పరకాల మహిళా డెయిరీ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, జిల్లా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల గ్రామీణ అభివృద్ధి అధికారులు మేన శ్రీను, కౌసల్య దేవి, నేషనల్ డెయిరీ డెవలప్ మెంట్ అధికారులు లత, సుందర్ రావు, ఇతర అధికారులతో పాటు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాల సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'కడాయి' లో కంచిరీగలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ:** హనుమకొండ ఎన్ఐటీ సమీపంలో ఉన్న కడాయి హోటల్‌లో పురుగులతో కూడిన చికెన్ సర్వ్ చేసిన ఘటన కలకలం సృష్టించింది. వరంగల్‌కు చెందిన కస్టమర్ బాద మణికమార్ వివరాల ప్రకారం..తన కుటుంబంతో కలిసి గురువారం మధ్యాహ్న భోజనానికి కడాయి హోటల్‌కి చేరుకున్నారు. అక్కడ నాన్స్, చికెన్ కర్రీ, బిర్యానీ ఆర్డర్ చేశారు. మొదట సర్వ్ చేసిన చికెన్ లో పురుగు కనిపించడంతో షాక్‌కు గురయ్యారు. వెంటనే హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా, వారు నిర్లక్ష్యంగా స్పందించారని మణికమార్ తెలిపారు. మేనేజర్ ఎవరని అడిగితే స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా కాలయాపన చేయడంపై మండిపడ్డారు. అనంతరం బిల్లు చెల్లించాలని సిబ్బంది డిమాండ్ చేయగా, 'బిల్లు ఇవ్వండి, చెల్లిస్తాం' అని బాధితుడు సమాదానం ఇచ్చారు. దీంతో 'బిల్లు పే చేయకున్నా పర్వాలేదు సార్' అంటూ పరిస్థితిని తేలిగ్గా తీసుకోవడానికి ప్రయత్నించారు. ఇలాంటి ఘటనలతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉన్నందున, కుళ్లిపోయిన చికెన్, మటన్ వంటి నాసిరకం ఆహారాన్ని వాడుతున్న హోటళ్లపై వరంగల్, హనుమకొండ ఫుడ్ ఇన్‌స్పెక్టర్, టాస్క్ ఫోర్స్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని బాద మణికమార్ డిమాండ్ చేశారు. ఇందుకు సంబందించిన వీడియోలు, ఫోటోలు నట్టింట్లో వైరల్ గా మారాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com